
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:12(1), December: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
*Article Received: 2nd December*
*Publication Date:31st December 2021*

DOI: http://ijmer.in.doi./2021/10.12.20.4

# తెలుగు భాషాభివృద్ధిలో పత్రికల పాత్ర

**డా.జి. వెంకటలక్ష్మి**
అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ తెలుగు
ప్రభుత్వ డిగ్రీ కళాశాల
ఇబ్రహీంపట్నం

భాష జీవ నది లాంటిది. అది నిరంతరం ప్రవహిస్తూనే ఉంటుంది. ఆ ప్రవాహ గమనంలో కొత్త కొత్త పదజాలాన్ని, యాసలను, నుడి కారాలు, మాండలికాలను తనలో సమ్మిళితం చేసు కుంటూ సాగిపోతూనే ఉంటుంది. ఈ క్రమంలో భాషాభివృద్ధికి, భాషా వికాసానికి పత్రికలు ఇతోధకంగా తోడ్పడుతున్నాయి. భాష ఏదైనా, ఏ భాషా పద జాలమైనా నిత్యం జన వ్యవహారంలో, ప్రయోగంలో ఉన్నప్పుడే ప్రాచుర్యం పొందుతుంది. తద్వారా మాత్రమే భాషాభివృద్ధి జరిగి భాషా వికాసం చెందుతుంది. ఈ బృహత్తరమైన కృషిని పత్రికలు నిరంతరం కొనసాగిస్తుండటం ముదావహం. ఇంటర్నెట్, ఇ-మెయిల్స్, ఫేస్ బుక్, వై-ఫై, వాట్సవు రాజ్యమేలుతున్న ప్రస్తుత తరుణంలో కూడా తెలుగు భాష తెర మరుగై పోకుండా ఉందంటే అది పత్రికల చలవే అంటే అది అతిశయోక్తి కాదు. ఈ వ్యాసంలో భాషాభివృద్ధిలో పత్రికల పాత్రను సోదాహరణంగా వివరించే ప్రయత్నం చేస్తాను.

**తొలితరం**

సాహిత్యంలో ప్రక్రియ ఏదైనా దానికి మాధ్యమం మాత్రం భాషే. భాషా వికాస చరిత్రను పరిశీలించినట్లయితే ప్రాఙ్నన్నయ యుగంలో శాసన భాషగా, శ్రీనాధ యుగంలో కావ్య భాషగా, ఆధునిక యుగారంభంలో గ్రాంథిక భాషగా, వ్యవహార భాషగా పరిణామం చెంది నదో పత్రికా రంగంలో కూడా అంతే. చిన్నయ సూరి గారి వచన మైనా, గద్యమైనా పద్య నడక లాగే సాగడాన్ని మనము గమనించ వచ్చు. పత్రికా భాష మొదట గ్రాంథికంలో సాగింది .19 వ శతాబ్దం మలి సగంలో పత్రికా భాష (సుజన రంజని, ఆంధ్ర భాషా సంజీవని, అముద్రిత గ్రంథ చింతామణి వంటి పత్రికల్లో) పండితులకు మాత్రమే పరిమితమై సామాన్య ప్రజల వ్యవహార భాషకు దూరమైంది. కందుకూరి వీరేశలింగం పంతులు గారు "వివేక వర్ధని" పత్రిక ద్వారా సరళ గ్రాంధిక భాషకు ప్రాచుర్యం కల్పించారు. ముఖ్యంగా తెలుగు నాట 'పురుషార్థ ప్రదాయిని' పత్రిక భాషా సారళ్యానికి శ్రీకారం చుట్టింది. 1872 లో మచిలీపట్నం ప్రాంతం


Cover Page

DOI: http://ijmer.in.doi./2021/10.12.20.4

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:12(1), December: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
*Article Received: 2nd December*
*Publication Date:31st December 2021*

నుంచి ఉమా రంగ నాయకులు గారు ఈ "పురుషార్థ ప్రదాయిని" పత్రికను ప్రారంభించారు. "తెలుగు పత్రికా రచన జటిల సమాసాల తో నిండి, సామాన్య అక్షరాస్యునికి  కొరక రాని కొయ్యగా మారిన సందర్భంలో నిరక్షరాస్యులకు  కూడా పత్రికల వల్ల ప్రయోజనం ఉందని గుర్తించి, ప్రజల సమస్యలను చేపట్టిన "పురుషార్థ ప్రదాయిని' పత్రిక పత్రికా భాషకు గ్రాంధికం గుప్పిట్లో నుంచి విముక్తి కల్పించింది- అని అభిప్రాయపడ్డారు డా. వి.లక్ష్మణ రెడ్డి గారు.**1***

వీరి అభిప్రాయం ప్రకారం ఈస్టిండియా కంపెనీ పాలనా కాలం తర్వాత వాడుక భాషను పత్రికల్లో మొదటి సారిగా ప్రవేశ పెట్టిన వారు కందుకూరి వీరేశలింగం గారే. పంతులు గారు " బ్రాహ్మ వివాహం", 'వ్యవహార బోధిని' అనే నాటకాలను వాడుక/వ్యవహార భాషలో రాసి "హాస్య సంజీవని" పత్రికలో ప్రచురించారు. 1984 లో తిరుపతి వెంకటకవులు వ్యవహారిక భాషలో రచించిన " పల్లెటూళ్ళ పట్టుదలలు' అనే ప్రహసనాన్ని ప్రచు రించింది - మంజు వాణి' పత్రిక. తర్వాత గురజాడ  అప్పారావు గారు వ్యావహారిక భాషలో రచించిన " దిద్దు బాటు", మీ పేరేమిటి" కథానికల ను 1910 లో "ఆంధ్ర భారతి" పత్రిక ప్రచురించింది.20 వ శతాబ్ది రెండో దశకంలో వ్యవహార భాషా వాదం  ఊపందుకుంది. 1919 సెప్టెంబరులో గిడుగు రామమూర్తి పంతులు గారు వ్యావహారిక భాషా ప్రయోజనాన్ని వివరించడానికి 'తెలుగు' పత్రికను స్థాపించారు. **2***. ఇదే కాలంలో భారతి, శారద, ప్రబుద్ధాంధ్ర, కళ, సఖి, లలిత, సుధ, విద్యార్థి, గృహలక్ష్మి, జయంతి పత్రికలు వ్యవహారభాషా రచనలను ప్రచురించి ఆదరించాయి. తదనంతర కాలంలో నవ్య సాహిత్య పరిషత్తు వారు ప్రచురించిన 'ప్రతిభ' పత్రిక వ్యావహారిక భాషా ప్రచారానికే అంకితమైంది. ఈ సందర్భంగా గుర్తుంచుకోవలసిన ముఖ్యమైన విషయం 1935 లో సెప్టెంబరు నెలలో  మారేపల్లి రామచంద్ర శాస్త్రి గారు "మన తెలుగు వార్తా పత్రికలలో వాడే భాష" అనే వ్యాసాన్ని రాసి వ్యావహారిక భాషా ప్రయోజనాన్ని గొంతెత్తి చాటారు. తెలుగు పత్రికా రచనను వ్యవహారిక భాషలోకి తీసుకు రావడానికి ప్రధానంగా కృషి చేసిన వారు ఎస్. జి.ఆచార్య, తాపీ ధర్మారావు, నార్ల వెంకటేశ్వరరావు గార్లు. తెలుగు దిన పత్రికల్లో వ్యవహార భాషకు సంపూర్ణ ప్రవేశం కల్పించిన ఘనత తాపీ ధర్మారావు గారిదే అన్న డా. వి .లక్ష్మణరెడ్డి గారి మాటలతో  మనం ఏకీభవించక తప్పదు. ఈవిధంగా పత్రికా భాష

Cover Page

DOI: http://ijmer.in.doi./2021/10.12.20.4

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:12(1), December: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
*Article Received: 2nd December*
*Publication Date:31st December 2021*

ప్రయాణం గ్రాంథికం నుంచి వ్యావహారికానికి మారటానికి మూడున్నర దశాబ్దాలు పట్టింది. స్వాతంత్ర్యా నంతర కాలం నాటికి పత్రికలు ప్రామాణిక భాషకు పట్టం కట్టాయి.

**ఆధునిక యుగం పత్రికలు**

ఆధునిక యుగంలో భాషాభివృద్ధికి, భాషా వికాసానికి తెలుగు పత్రికలు చేస్తున్న కృషిని ఈ పరిశోధనా వ్యాసంలో సౌలభ్యం కోసం స్థూలంగా నాలుగు రకాలుగా వర్గీకరించడం జరిగింది. అవి (1) భాష - ఆధునీకరణం, (2) పదజాలాన్ని సృష్టించడం, (3) భాష- ప్రామాణీకరణ, (4) తెలుగీకరణ లో నవ్యత, దేశీయతా ముద్ర.

**1. భాష- ఆధునికీకరణం** : ఆధునిక యుగంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పుల ఫలితంగా సమాజం కూడా అభివృద్ధి చెందింది. తెలుగు భాషా సమాజంలో కూడా ఈ ఆధునికీకరణ ప్రక్రియ లో ప్రచార, ప్రసార సాధనాలు ఎన్నో పద్ధతులను అనుసరించి, ఎన్నెన్నో, కొత్త కొత్త పదాలను సృష్టించి విస్తృత వ్యాప్తిని కల్పించాయి. వాటిని సంగ్రహంగా పరిశీలిద్దాం.

**(అ) అనువాదం చేయడం ద్వారా** : ఉదాహరణకు "Summit" అనే ఆంగ్ల శబ్దానికి సదస్సు, శిఖరాగ్ర సమా వేశం అని, Five year plan అనే ఆంగ్ల శబ్దానికి-పంచవర్ష ప్రణాళిక అని, Emergency అనే ఆంగ్ల శబ్దానికి అత్యయిక పరిస్థితి అని, Contingency Fund అనే ఆంగ్ల శబ్దానికి సంఘటిత నిధి అని, National Integration council అనే శబ్దానికి - జాతీయ సమగ్రతా మండలి అని, Fast unto death అనే ఆంగ్ల శబ్దానికి ఆమరణ నిరాహార దీక్ష అని, Investigation అనే ఆంగ్ల శబ్దానికి దర్యాప్తు అని, Death statement అనే ఆంగ్ల శబ్దానికి మరణ వాంగ్మూలం అని ,Midday Meals scheme అనే శబ్దానికి మధ్యాహ్న భోజన పథకం అని ,Tenancy Act - కౌలు దారీ చట్టం అని, small farmers- సన్న కారు రైతులు అని, ఈ విధంగా ఎన్నో ఆంగ్ల శబ్దాలకు తెలుగు పద జాలాన్ని పత్రికలు పెంపొందిస్తున్నాయి.**3***

**(ఆ) పరిమితార్థంలో ఉన్న మాటను విస్తృతార్థంలో ప్రయోగించడం ద్వారా!** కొన్ని మాటలను క్రియాశీలతను బట్టి వివిధ సందర్భాల్లో విస్తృతంగా వినియోగించ వచ్చు.. ఈ పనిని పత్రికలు శక్తి మేరకు, సందర్భాన్ని అనుసరించి వ్యవహారంలో ప్రాచుర్యాన్ని కల్పిస్తున్నాయి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:12(1), December: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd December
Publication Date:31st December 2021

DOI: http://ijmer.in.doi./2021/10.12.20.4

***Release** - అనే శబ్దాన్ని ఖైదీలను విడుదల చేయడం, ప్రకటన విడుదల చేయడం. ప్రచురణలు విడుదల చేయడం, నీటిని విడుదల చేయడం, సరుకు విడుదల చేయడం, పరీక్షా ఫలితాలు విడుదల చేయడం మొదలైన అనేక సందర్భాల్లో ప్రయోగిస్తున్నాం.

***Reserves** - అనే శబ్దాన్ని నీటి నిలువలు, నిధి నిలువలు, ఖనిజ నిలువలు, ద్రవ్య నిలువలు, సరుకు నిలువలు, చమురు నిలువలు, ధాన్యం నిలువలు వంటి అనేక సందర్భాల్లో ప్రయోగిస్తున్నాం.

***Demand** - అనే శబ్దాన్ని కోరిక, గిరాకీ అనే సందర్భంలో ప్రయోగిస్తున్నాం.

**(ఇ) ప్రస్తుతం వ్యవహారంలో లేని మాటల ద్వారా ఆధునిక అర్థాలను కల్పించడం .**

ఉదాహరణకు *Radio శబ్దానికి - ఆకాశ వాణి అని,

***Fuel** శబ్దానికి - ఇంధనం అని, *Pardon శబ్దానికి క్షమాభిక్ష అని, *Secretariate శబ్దానికి సచివాలయం అని,

***Atrocities** శబ్దానికి రాక్షస చర్యలు (వేధింపులు, పీడించడం అన్న అర్థంలో ),

***Airhostess** శబ్దానికి ఆకాశ కన్య/ గగన సఖి అని, *Herculean task శబ్దానికి- భగీరథ ప్రయత్నం అని ,

***Rainbow** శబ్దానికి హరి విల్లు / ఇంద్ర ధనుస్సు అని మొదలైన ఎన్నో మాటలు ప్రస్తుతం వ్యవహారంలో లేకపోయినప్పటికీ ఆధునిక శబ్దాలకు అర్థాలను చెప్పుకోవడానికి వినియోగిస్తున్నాయి పత్రికలు.

## 2. పద జాలాన్ని సృష్టించడం :

భాషాభివృద్ధికి, భాషా వికాసానికి సంబంధించిన కృషి జరగాలంటే అందుకు నూతన పద జాలాన్ని సృష్టించుకోవడం అత్యంత ఆవశ్యకం.మరి ఎందుకు ? తెలుగులో పదజాలం లేదా? అంటే ఉంది. భాషా వికాసం జరగాలంటే భాషలో ఆదాన ప్రదానాలు అనేవి నిరంతరం జరుగుతూనే ఉండాలి. అంటే ఒక భాషలోని శబ్దాలకు మరో భాష ఇచ్చి పుచ్చు కోవడం అన్నమాట. తెలుగు భాషలోని పదజాలాన్ని చిన్నయ సూరి గారు నాలుగు విధాలుగా వర్గీకరించారు.***4.** అవి తత్సమం, తద్భవం, దేశ్యం, అన్య దేశ్యం అంటూ వీటిని

Cover Page

DOI: http://ijmer.in.doi./2021/10.12.20.4

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:12(1), December: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd December
Publication Date:31st December 2021

సూత్రీకరించారు సూరి . అన్య దేశ్య పదజాలాన్ని కూడా మనం ఈ సందర్భంగా చెప్పుకోవచ్చు. ఈ విధమైన పదజాలాన్ని అంతా మన భాష వ్యాకరణ సంప్రదాయాన్ననుసరించి తెలుగు పద జాలంగా సృష్టించడం జరిగింది. అందుకు గాను వివిధ పద్ధతులను అనుసరించారు. వీటిని వివరంగా పరిశీలిద్దాం.*5.

**(అ) ఇంగ్లీషు, ఇతర భాషా పదాలను తెలుగు లిపిలో రాయడం** దీన్నే లిప్యంతరీకరణం అంటారు. ఇంగ్లీషు మాటలనే యధాతథంగా తెలుగులో తెలుగు లిపిలో రాయడానికి కారణం తెలుగులోకి అనువాదం చేసి రాసే మాటల కంటే ఇంగ్లీషు మాటలే ప్రజలకు సులభంగా అర్థమవుతాయి. ఉదా॥ పెన్ను, బస్సు, బాత్ రూమ్, బిల్లు, టిక్కెట్, అసెంబ్లీ, బ్రోకర్, రోడ్డు, కంప్యూటర్, రెకమండేషన్, రిజర్వేషన్లు, ఆబ్జెక్షన్, ప్లాన్, యాక్షన్, సీన్ ఇలా అనేక శబ్దాలను మనం యధాతథంగా ఇంగ్లీషు. ఇతర భాషల నుంచి గ్రహించి విస్తృతంగా ప్రయోగిస్తున్నాం..

**(ఆ ) ఇతర భాషా పదాలకు తెలుగు ప్రత్యయాలు, తెలుగు పదాలకు ఇతర భాషా ప్రత్యయాలను వాడటం:** ఉదా॥ దబాయించు, ఫిరాయింపు, బదలాయించు, కంప్యూటరీకరణ, దగాకోరు, తహశీల్దారు, హవాల్దార్, సుబేదార్, జమీన్ దారు, కౌలుదారు, ఇనామ్ దారు,తనిఖీ దారు మొదలైనవి.

**( ఇ) మిశ్రమ భాషా పదాలను వాడటం** : ఉదా బిల్లు చెల్లింపు, సిఫారస్ చేయడం, ఫైల్ చేయు, నోటిపై చేయడం, రిటర్న్ దాఖలు, కార్మికుల బంద్ ,బస్సుల బంద్, పార్టీ ప్రక్షాళన, రేడియో మిర్చి, అంత సీన్ లేదు, ఇది చాలా హాట్ గురూ, హిట్ సినిమా, ఫ్లాప్ సినిమా బంగారం రేటు, షేర్ విలువ, జనాకర్షక బడ్జెట్, రిటర్నింగ్ అధికారి, టైప్ చేయడం, కాపీ చేయడం. ఇలా ఎన్నో ఉదాహరణలను చెప్పుకోవచ్చు.

**ఈ) పౌరాణిక మాటలకు నూతన భావాలను ఆపాదించడం:** ఉదాహరణకు* " కురుక్షేత్రం అన్న మాటకు తగాదా, పాట్లాట, పోటాపోటీ, ఎన్నికల పోరు అన్న నూతన భావా లను - ఆపాదిస్తున్నారు: ' **అక్షయపాత్ర'-* అనే మాటకు అదిగినవన్నీ ఇవ్వడం అనే భావన.

" *రావణ కాష్టం -అనే శబ్దానికి పరిష్కారం దొరకని, తీరని సమస్య ' ; *రామబాణం- తిరుగు లేని ఆయుధం : శల్య సారథ్యం - పనికి మాలిన / ప్రయోజనం లేని వాని కార్య నిర్వహణ ;

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:12(1), December: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd December
Publication Date:31st December 2021

DOI: http://ijmer.in.doi./2021/10.12.20.4

భీష్మ ప్రతిజ్ఞ అనే శబ్దానికి పట్టు విడవని, మాట తప్పని చర్య : ఇలా శుక్ర నీతి, సుగ్రీవాజ్ఞ, ఊర్మిళాదేవి నిద్ర, కృష్ణ రాయబారం, సంజయ రాయ బారం ,సత్య హరిశ్చంద్రుడు, సుగ్రీవ మైత్రి, మొదలైన ఎన్నో పౌరాణిక మాటలను నేటికి కొత్త భావాలను ఆపాదించి  అనేక సందర్భాల్లో ప్రయో గిస్తున్నాం.

**(ఉ) సమయాన్ని, లేదా కాలాన్ని అనుసరించి కొత్త పదాలను సృష్టించడం :** ఉదాహరణకు ఆరుద్ర పురుగులు - ఆర్ద్ర కార్తిలో పుట్టే పురుగులు; విశాఖ జొన్న లు- వైశాఖ మాసంలో పండే జొన్న లు : అంబటి పొద్దు- అంబలి తాగే వేళ; వేగు చుక్క - తెల్లవారు జామున ఉదయించే చుక్క; పొద్దు తిరుగుడు పువ్వు - సూర్యునితో పాటు తిరిగే పువ్వు; చీకటి తప్పు- అక్రమ సంబంధం; దీర్ఘ నిద్ర - మరణం  తర్వాత నిద్ర; ఇలాంటివే పగటి నిద్ర మొదలైనవి.

### 3 . భాష - ప్రామాణికీకరణం

భిన్నమైన యాసలు, మాండలిక వ్యవహర్తలు కలిగిన ప్రాంతాల ప్రామాణికతను "సాంధించడంలో తెలుగు పత్రికలు నిర్వహించిన పాత్ర అనిర్వచనీయం. ప్రామాణిక భాష ఏదని? అడిగితే అది పత్రికలు, ప్రసార సాధనా  వాడే భాష" అని నిస్సంకోచంగా, నిస్సందేహంగా చెప్పుకునే స్థాయిలో పత్రికలు ప్రామాణిక భాషా వ్యాప్తికి, విస్తృతికి దోహదం చేశాయి. ఎందుకంటే ముఖ్యంగా ఆ అవసరం వాటికి కలిగింది. ఒక పత్రికలో పనిచేసేవారు అందరూ ఒక ప్రాంతానికో, మతానికో, కులానికో చెందిన వారుగా ఉండరు. విభిన్న మైన సామాజిక, సాంస్కృతిక, విద్యా విషయక నేపథ్యం నుంచి వచ్చిన వారు ఉంటారు. ఇది భాషా భేదాలు ఏర్పడటానికి దోహదం చేస్తోంది. అంతే కాకుండా ఒక భాషా పత్రిక భిన్నమైన ప్రాంతాల నుంచి  భిన్నమైన యాసలు, మాండలి కాల వ్యవహర్తలున్న ప్రాంతాల నుంచి ఏక కాలంలో వెలువడేటప్పుడు ఆ పత్రికా భాషతో ఏకరూపత సాధించాల్సిన అవసరం కచ్చితమైంది.*6.ఈ క్రమ పరిణామంలో రూపొందినదే ప్రామాణిక భాష. పత్రికా భాష సాధారణ విద్య, పరిజ్ఞానం వున్న పాఠకుడికి, అలాగే బాగా చదువుకున్న వారికి, ఇరువురినీ దృష్టిలో ఉంచుకుని రాసేదై ఉండాలి. అందుకే ప్రామాణికతకు పెద్దపీట వేశాయి పత్రికలు.

Cover Page

DOI: http://ijmer.in.doi./2021/10.12.20.4

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:12(1), December: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd December
Publication Date:31st December 2021

ఆయా వృత్తులలోని పదాలను ప్రయోగించే తీరును బట్టి తెలుగు నాడు ను నాలుగు భాషా మండలాలుగా భాషాశాస్త్ర వేత్తలు వర్గీకరించారు.*7.అవి పూర్వ మండలం, దక్షిణ మండలం, ఉత్తర మండలం, మధ్య మండలం .కావున ఇన్ని మాండలికాల వ్యవహర్తలున్న ప్రాంతాల మధ్య ప్రామాణిక భాషా ప్రయోగం అవసరమైంది. ఈ ప్రామాణిక భాష అన్ని ప్రాంతాల వ్యవహర్తలకు ఆమోదయోగ్యంగా ఉంటుంది. సాధారణంగా వ్యవహారంలో ప్రయోగిస్తున్నదై ఉంటుంది. ఏ ఒక్క ప్రాంతపు మండలికానికి ప్రాముఖ్యత నీయదు. కుల, మత, వర్గ, వర్ణ, విద్య విచక్షణ లేకుండా సర్వ జనులకు సరళ సులభమైన శైలిలో ఉంటుంది. ఆధునిక అనంతర యుగంలో 1980 వ దశకం నుంచి తెలుగు పత్రికలు ప్రామాణిక భాషా వికాసానికి బహు ముఖాలు గా కృషి చేస్తున్నాయి. ఈనాడు, ఆంధ్రజ్యోతి ,వార్త, సాక్షి, తాజాగా నమస్తే తెలంగాణ మొదలైన పత్రికలు జర్నలిస్టులకు శిక్షణ నిచ్చేందుకు సంస్థాగత కళాశాలలను, శిక్షణ సంస్థలను స్థాపించి భాష, శైలి, అనువాదంలో నైపుణ్యం పొందేలా కృషి చేస్తున్నాయి. తద్వారా ప్రామాణిక భాషా వికాసానికి దోహదం చేస్తున్నాయి. తెలుగులో 'ఈనాడు' లాంటి ఒకటి, రెండు పత్రికలకు మాత్రమే "శైలీ పత్రాలు" (style sheet) ఉన్నాయి. ఇది పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులకు కరదీపిక వంటిది.

### 4. తెలుగీకరణంలో నవ్యత - దేశీయత:

పత్రికలు అన్య భాషా పదాలను, ముఖ్యంగా ఆంగ్ల భాషా పదాలను తెలుగీకరించినప్పుడు యథాతథంగా కాకుండా దేశీయతా ముద్ర స్పష్టమయ్యేలా నవ్య కల్పనలను ప్రయోగి స్తున్నాయి. భాషకు ప్రాణ వాయువును అందిస్తు న్నాయి. తెలుగు పత్రికల్లో ముఖ్యంగా ఈనాడు దినపత్రిక, రామోజీ ఫౌండేషన్ తెలుగు భాషాభివృద్ధికి భాషా వికాసానికి విస్తృతంగా కృషి చేస్తున్నాయి. ఈనాడు దినపత్రిక కొన్ని ఆంగ్ల పదాలను తెలుగులో ప్రయోగించిన తీరును పరిశీలించడానికి సేకరించిన కొన్ని మాటలను ఇక్కడ ప్రస్తావించడమైంది. మచ్చుకు ఇంటర్నెట్ అన్న శబ్దాన్ని- అంతర్జాలం అని; ఔటర్ రింగురోడ్డు- బాహ్య వలయ రహదారి అని; మొబైల్ ఫోన్- చరవాణి అని, టెలిఫోన్ - దూరవాణి: పబ్లిక్ సర్వీస్ కమిషన్-ప్రజా సేవల సంఘం అని ,యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్- విశ్వవిద్యాలయాల వీరాళాల సంఘం అని,;

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:12(1), December: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd December
Publication Date:31st December 2021
Cover Page
DOI: http://ijmer.in.doi./2021/10.12.20.4

సిబిఐ - కేంద్ర దర్యాప్తు బృందం అని, లిఫ్ట్ ఇర్రిగేషన్.. ఎత్తి పోతల పథకం అని, డ్రిప్ ఇర్రిగేషన్- తుంపర సేద్యం/ బిందు సేద్యం అని, క్లౌడ్ సీ డింగ్- మేఘ మథనం అని, ఇంటరాగేషన్- శూల శోధన అని, వర్క్ షాప్-కార్యశాల అని ,నేషనల్ ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీ- జాతీయ దర్యాప్తు సంస్థ అని,టాస్క్ ఫోర్స్- లక్ష్య సాధక ..... ఇలా ఎన్నో ఆంగ్ల మాటలను లిప్యంతరీకరణ చేసి తెలుగులో రాయడానికి బదులుగా నవ్యకల్పనలతో స్వచ్ఛమైన దేశీయతా ముద్ర కనిపించేలా ఈనాడు పత్రిక కృషి చేస్తుంది.

పత్రికలు తమ ప్రధాన కర్తవ్యమైన, పరమ పవిత్ర మైన ప్రజాస్వామ్య విటవలను కాపాడుతూ, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా, ప్రజల పక్షాన నిలుస్తూ... ప్రజల భాషను పరి రక్షిస్తూ తద్వారా భాషాభివృద్ధికి, భాషా వికాసానికి విరామ మెరుగక కృషి చేస్తున్నాయి. ఈ కృషిలో పాత్రికేయుల పాత్ర చిరస్మరనీయం. అందుకే కాటోలు నార్ల వారు "పత్రికొ క్కొటున్న పదివేల సైన్య ముృ / పత్రికొక్కటున్న మిత్ర కోటి / ప్రజకు రక్ష లేదు పత్రిక లేకున్న" అన్నారు- వీరి  మాటలు అక్షర సత్యాలు.నార్ల వారు 20 వ శతాబ్దములో చెప్పిన మాటను ఇంచుమించుగా ఇదే అర్థంలో నన్నయ భట్టారకుడు 11 వ శతాబ్దంలోనే 'ఆంధ్ర మహాభారతంలో "వార్త యందు జగము వర్తిల్లు చున్నది, వార్త విస్తరిల్ల వలయు జగతి......"అని ఉద్ఘాటించారు. అంటే ప్రజా స్వామ్య దేశంలో పత్రికలు నిర్వహించాల్సిన బాధ్యత ఏమిటో తెలుస్తుంది.. ఈ విధంగా పత్రికలు బహుముఖాలుగా ప్రజలకు, భాషకు అమూల్యమైన సేవలందిస్తున్నాయి.

Cover Page

DOI: http://ijmer.in.doi./2021/10.12.20.4

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:12(1), December: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd December
Publication Date:31st December 2021

## పాద సూచికలు

1. తెలుగు జర్నలిజం- అవతరణ వికాసం - డా. వి .లక్ష్మణరెడ్డి, రచన జర్నలిజం కళాశాల ప్రచురణ, 2002 అక్టోబరు. పుట-158.

2. తెలుగు జర్నలిజం- అవతరణ, వికాసం - డా.వి.లక్ష్మణ రెడ్డి, రచన జర్నలిజం కళాశాల ప్రచురణ, 2002 అక్టోబర్, పుట.160.

3.పత్రికా రచయితల పదకోశం - పరకాల సూర్య మోహన్ నుంచి సేకరించినది.

4. పరవస్తు చిన్నయ సూరి - బాల వ్యాకరణం;

5. ప్రసార మాధ్యమాల కోసం రాయడం, ప్రసార సాధనాల్లో భారతీయ భాషల నవీకరణ సమస్యలు - తెలుగు (వ్యాసం)- సంపాదకుడు చేకూరి రామారావు 1997- బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రచురణ.

6.ప్రసార మాధ్యమాలు -భాష (వ్యాసం), తెలుగు భాష- నిర్మాణం- శైలి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ప్రచురణ, 2006, పుట.153.

7. తెలుగు భాషా చరిత్ర-  డా భద్రిరాజు కృష్ణమూర్తి,

## ఉపయుక్త గ్రంథాలు

1. తెలుగు జర్నలిజం, అవతరణ వికాసం -డా. వి.లక్ష్మణరెడ్డి

2. పత్రికా రచయితల పద కోశం- పరకాల సూర్య మోహన్

3. తెలుగు భాష, నిర్మాణం, శైలి- దూర విద్యాకేంద్రం, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం

4. బాల వ్యాకరణం- చిన్నయసూరి

5. తెలుగు భాషా చరిత్ర- డా.భద్రిరాజు కృష్ణ మూర్తి.

6.భాష - సమాజం- సంస్కృతి- డా.భద్రిరాజు కృష్ణమూర్తి..

7. వ్యావహారిక భాషా వికాసం -డా.బూదరాజు రాధా కృష్ణ.

8.భాష- ఆధునిక దృక్పథం - డా॥ పోరంకి దక్షిణా మూర్తి.